
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.4, కనిష్ఠం 23.3



నిజామాబాద్

జిల్లా వార్తలు

గురువారం 14 ఆగస్టు 2025



సాగు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

ఓట్ల చోరీపై ఉద్యమిస్తాం

- ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- రామడుగు ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల

ధర్పల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఓట్ల చోరీపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామడుగు ప్రాజెక్టు నుంచి ఖరీఫ్ పంట కోసం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతుందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం పార్లమెంట్‌లో నిలదీశారని బీజేపీ మొఖం చాటేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని కేంద్రంలో రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ మోకాళ్లు అడ్డుకుందని ఆయన ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీటినిలువ లేకున్నా రైతుల కోరిక మేరకు అధికారులతో చర్చించి నీటిని విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, ధర్పల్లి సింగిల్ విండో చైర్మన్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లల పంపిణీ.. ఉన్నట్టా.. లేనట్టా?

- చేపపిల్లల పంపిణీపై ఊసెత్తని సర్కారు
- ఇంకా ఖరారు కాని చేపపిల్లల టెండరు ప్రక్రియ
- ఆలస్యమైతే ఉత్పత్తి కష్టమంటున్న మత్స్యకారులు
- సబ్సిడీ చేపపిల్లలు నాసిరకంగా ఉంటున్నాయని ఆందోళన
- సరైన సంఖ్యలో చెరువుల్లో పిల్లలను వదలని కాంట్రాక్టర్లు
- నగదు బదిలీ చేయాలని కోరుతున్న మత్స్యకారులు
- కోటి 75లక్షల చేపపిల్లలను పెంచుతున్న జిల్లా అధికారులు
- జిల్లాలో 4కోట్లకు పైగా చేపపిల్లలు అవసరం

> మత్స్యకారులకు ప్రతీ సంవత్సరం ఉచితంగా పంపిణీ చేసే చేపపిల్లలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. ఆగస్టునెల కొనసాగుతున్నా.. ఇప్పటికీ చేపపిల్లల పంపిణీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో అసలు చేపపిల్లల పంపిణీ ఉన్నట్టా.. లేనట్టా? అని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. చేపపిల్లలకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో ఈ యేడాది చేపపిల్లల పంపిణీపై నీలినీడలు కమ్ముకున్నాయి


నిజామాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మత్స్యకారులకు ఉచితంగా ప్రతీ సంవత్సరం పంపిణీ చేసే చేపపిల్లల పంపిణీపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. వందశాతం సబ్సిడీపై పంపిణీ చేసే చేపపిల్లలకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో ఈయేడాది చేపపిల్లల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగే అవకాశాలు లేనట్లు తెలుస్తోంది. ఆగస్టునెల ప్రారంభం కాగా ఇప్పటికే చేపపిల్లల పంపిణీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో అసలు చేపపిల్లల పంపిణీ జరుగుతుందో లేదోనన్న ఆందోళన మత్స్యకారుల్లో నెలకొంది. సకాలంలో చేపపిల్లలను చెరువుల్లో వదిలితే వాటి ఎదుగుదల సక్రమంగా ఉండే అవకాశం ఉంటుందని ఆలస్యంగా వదలడం వల్ల చేపపిల్లలు సరిగ్గా ఎదగకపోవడం, అదే విధంగా నాసిరకం చేపపిల్లలు పంపిణీ చేసే అవకాశాలు ఉంటాయని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరానికి 1018 చెరువుల్లో 4కోట్ల 72 లక్షల చేపపిల్లలను పంపిణీ చేశారు. కానీ గత ఏడాది సక్రమంగా చేపపిల్లలను పంపిణీ చేయలేదు. ఈ సంవత్సరం కూడా చేపపిల్లల పంపిణీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలురానట్లు మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. చివరి క్షణంలో చేపపిల్లలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి పంపిణీ చేయడం వల్ల వాటిఎదుగుదల

మిగతా 8వ పేజీలో...

ఎలాంటి ఆదేశాలు రాలేవు..

చేపపిల్లల పంపిణీపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాం.

:ఆంజనేయస్వామి, జిల్లా మత్స్యశాఖ అధికారి





విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

రాష్ట్ర ప్రభుత్వం కారణంగానే

ఆర్‌వోబీల ఆలస్యం

- నిధుల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- త్వరలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిసి నిధులు కోరుత
- ఎపీ ధర్మపురి అర్వింద్

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిల పనులు నిధులు విడుదల కాకపోవడం వల్లే ఆలస్యమవుతుందని దానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం అని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులపై కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి కాంట్రాక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని అడవి మామిడిపల్లి, అర్సపల్లి, మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిల పనులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడం వల్లే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని అన్నారు. అడవి మామిడిపల్లి బ్రిడ్జి దాదాపు పూర్తయిందని దానికి సంబంధించి 3కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించి 3కోట్ల బిల్లు పెండింగ్‌లో ఉండగా రివైజెడ్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 8.5కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అర్సపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు సైతం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ల్యాండ్ అక్విజేషన్ నిధులు 10కోట్లు పెండింగ్‌లో ఉండటం వల్ల ఆ పనులు కూడా వేగంగా జరగడం లేదన్నారు. ఇదివరకు తాను సీఎంను కలిసి కొన్ని నిధులు తీసుకొచ్చానని త్వరలోనే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి నిధులు అడుగుతానని అన్నారు. కేవలం రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిధుల కోసమే కలుస్తానని దీంట్లో వేరే అర్థాలేమీ లేవన్నారు. ఇదివరకు సీఎంను కలిసానని ఇప్పుడు కూడా సీఎంను కలుద్దామంటే మీడియా పార్టీ మారుతారా అని ప్రచారం చేస్తారని భయంతో కలవడం లేదని ఎంపీ అన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

కార్పొరేట్ సంస్థలకు

కేంద్రం దాసోహం

- నాటి బ్రిటిష్ పాలనను కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- దేశంలో కార్పొరేట్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించాలి
- వ్యవసాయ, కార్మిక రంగాల నిర్వీర్యం
- రోజురోజుకూ క్షీణించిపోతున్న స్వదేశీ వ్యాపారాలు
- మోదీ, అమిత్‌షాల దిష్టిబొమ్మల దహనం
- 'క్విట్ కార్పొరేట్' నినాదంతో వామపక్షాల నిరసనలు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహం చేస్తోందని, కార్పొరేట్ ఆధిపత్యం మితిమీరిపోయిందని, దానిని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వామపక్ష నాయకులు అన్నారు. బుధవారం దేశవ్యాప్త 'క్విట్ కార్పొరేట్' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నాయకులు

మిగతా 8వ పేజీలో...

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి
- రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం
- అధికారుల సమీక్షలో కలెక్టర్

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. ప్రజలను అప్రమత్తం చేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఉద్యోగుల సెలవులు కూడా రద్దు చేశామన్నారు. రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితేనే ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలని కలెక్టర్ కోరారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే తక్షణమే స్పందిస్తూ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిబ్బందిని క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్‌ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉండాలని అవసరమైన ఔషధ నిలువలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

మంత్రి లేక అనాథగా జిల్లా

- జిల్లాలో అస్తవ్యవస్తంగా పాలన
- మంత్రి పదవి లేక జిల్లాలో పర్యటించని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- కేసీఆర్ అప్పులపై గ్లోబల్ ప్రచారాన్ని నమ్మొద్దు
- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు మంత్రి లేక అనాథగా మారిందని, జిల్లాలో పాలన అస్తవ్యవస్తంగా కొనసాగుతోందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇన్‌చార్జి మంత్రి కూడా జిల్లాకు ఒక్క రూపాయి తెచ్చింది ఏమీ లేదన్నారు. ఇంత మంది ప్రజాప్రతినిధులు ఉండి కూడా జిల్లాకు లాభం లేదన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ జిల్లాకు మంత్రి పదవి వచ్చేలా చూడాలని కోరారు. కేసీఆర్ 8లక్షల కోట్ల అప్పులు చేశాడని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తుందన్నారు.

మిగతా 8వ పేజీలో...

వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

- నెరవేరుతున్న నిరుపేదల సొంతింటి కల
- సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారులు

8

అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్

- అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలకు కసరత్తు

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేలా అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రఘునాథ చెరువు ట్యాంక్ బండ్‌లో మాక్‌డ్రిల్‌ను నిర్వహించినట్లు అగ్నిమాపక అధికారి పరమేశ్వర్ తెలిపారు. రానున్న మూడు రోజులు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ సూచన మేరకు ఎలాంటి ప్రమాదాన్నానైనా ఎదుర్కొనేందుకు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉండేలా మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ప్రమాదం జరిగితే కంట్రోల్ రూమ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఫైర్ 8712699224, 8712699225, 8712699141 నెంబర్లను సంప్రదించాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో జిల్లా అగ్నిమాపక సిబ్బందితో పాటు 7వ బెటాలియన్ ఎస్‌డీఆర్ఎఫ్ టీమ్‌లు పాల్గొన్నాయి. జిల్లా మత్స్యశాఖకు సంబంధించిన గజ ఈతగాళ్లు, వైద్య శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది



ప్రతిజ్ఞ చేస్తున్న బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు

మత్తు పదార్థాల వినియోగాన్ని నిషేధిద్దాం

- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కళాశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల నిషేధం, వినియోగాన్ని నిరోధించడానికి నిజామాబాద్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం కళాశాల విద్యార్థులతో ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు వల్ల చిత్తవుతోందని, మత్తు పదార్థాల వినియోగంతో అనేక దుష్పరిణామాలు ఉంటాయని తెలిపారు. బాలికలు చైతన్యవంతంగా యాంటిడ్రగ్స్ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో..

ఆర్టీసీ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్ఎం కార్యాలయం ఆవరణలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాదక ద్రవ్యాల వ్యతిరేక సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఆర్ఎం జ్యోత్స్న మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం అందరి బాధ్యత అన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి


మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే

నందిపేట,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి):విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగాత నిఖీచే శారు. అధ్యాపకులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిస్తే భవనానికి ఇబ్బంది ఉందా అని ప్రశ్నిం చారు. ఎడతెరపి లేకుండా అధిక వర్షాలు కురిస్తే భవనంలోకి వర్షం నీరు వస్తుందని, మెయిన్ రోడ్డు నుంచి కళాశాల గదులకు వెళ్లడానికి ఇబ్బం దులు ఎదురైతాయని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో విషజ్వరాలు సోకే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు పటేళ్ల రాజు, నాయకులు నాగసురేష్, పేంటర్‌రాజు, మంగ్లారపు నవీన్ ఉన్నారు.

108వాహనం తనిఖీ


108ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో బుధవారం బోధన్ డివిజన్ పరిధిలో గల 108వాహనాలను జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సమత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 108సిబ్బంది పనితీరు, పరికరాలు, రికార్డులను పరిశీలించారు. 108సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ బోధన్ డివిజన్ పరిధిలో గల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నిర్మల, 108 సిబ్బంది లక్ష్మణ్, కేశవ్ కుమార్, నరేష్, రాధాకృష్ణ, వెంకట్, శివ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

తాళం వేసిన ఇంట్లో చోరీ


బీరువాను ధ్వంసం చేసిన దృశ్యం

తాడ్వాయి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కరడ్‌పల్లి గ్రామంలో బుధవారం తాళం వేసిన ఇంట్లోచోరీ జరిగినట్లు తాడ్వాయి ఎస్సైమురళీ తెలిపారు.గ్రామానికి చెందిన పరువాజీగారి శివాజీరావు పెళ్లినిమిత్తం ఇంటికి తాళం వేసివెళ్లగా మిట్టమధ్యాహ్నం చోరీజరిగినట్లు తెలిపారు.ఇందులో రెండుతులాల బంగారం,రూ.40వేలవెండి వస్తువులు ఉన్నట్లు బాధితులు తెలిపారు.పోలీసులుకేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లక్కోర వద్ద కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

వేల్పూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం లక్కోర గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీ కొందని ఎస్సై సంజీవ్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో లక్కోర గ్రామ సమీపంలో హన్మకొండ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు తన ముందున్న కారును ఓవర్‌టేక్ చేస్తు ఎదురుగా వస్తున్న కారును ఢీ కొంది. దీంతో కారు చాలా వరకు డ్యామేజ్ అయిందని ఆ కారు ఏర్గట్ల గ్రామానికి చెందిన షేక్ రఫీక్ ది అన్నారు. కారుడ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి


కావేరి(ఫైల్)

ఆర్మూర్,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కావేరి (16) చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ పట్టణంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన కావేరి పెర్కిట్‌లోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది. సోమవారం అర్ధరాత్రి కాలకృత్యాలు తీర్చుకోవడానికి హాస్టల్‌లోని వాష్‌రూంకు వెళ్లి వస్తుండగా కోతులు వెంట పడడంతో బయపడిన కావేరి హాస్టల్ పోర్టువాల్ ఎక్కి కిందకు దూకడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మట్టిపెల్లలు విరిగి పడి ఒకరి మృతి

ముప్కాల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ పైప్‌లైన్ తీస్తుండగా మట్టిలో చిక్కుకుని మృతిచెందిన సంఘటన ముప్కాల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై రజనీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ముప్కాల్ మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా ఒబులేష్ అనే కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న సూరజ్ (33) మట్టిలో కూడుకుపోయి మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో మిషన్ భగీరథ పైపును తీయడానికి సూరజ్, నిషాద్, విరేంద్ర, యాదవులు గుంతలోకి దిగి పైపు భాగంలో గల మట్టిని తీస్తుండగా ప్రమాదవశాత్తు పైప్‌లైన్ పక్కన ఉన్న మట్టిపెల్లలు ఒకేసారి వారిపై పడడం వల్ల సూరాజ్ నిషాద్ పూర్తిగా మట్టిలో కూరుకుపోయాడు. తనను బయటకు తీసి ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు శిక్ష

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్‌జాన్ ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించారు. మరో 15 మందికి జరిమానా విధించారు. సుమారు 28వేల రూపాయల జరిమానా విధించారు. బుధవారం ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించి జడ్జి ముందు హాజరుపర్చగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్‌జాన్ తీర్పును వెల్లడించినట్లు ఆయన తెలిపారు.

.. ఒకరికి రెండు రోజుల జైలు

తాడ్వాయి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి సెకండ్ క్లాస్ న్యాయాధికారి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తాడ్వాయి ఎస్సై మురళి తెలిపారు. మండలంలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెం దిన రాజాగౌడ్ (40) డ్రంకెన్‌డ్రైవ్ కేసులో మద్యం తాగి పోలీసులకు దొరకగా సెకండ్ క్లాస్ న్యాయాధికారి చంద్ర శేఖర్ బుధవారం రూ.రెండు వేలజరిమానా, రెండు రోజు ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మురళి తెలిపారు.

పటుచోట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం


ఖుద్వాన్‌పూర్‌లో మంజూరు పత్రాలను అందజేస్తున్న కార్యదర్శి నరేష్


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ చేస్తున్న అధికారులు

నందిపేట/ఆర్మూర్/సాలూర/నవీపేట/మోపాల్,/కమ్మర్‌పల్లి/ముప్కాల్/వేల్పూర్ ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): మండ లంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం ప్రారంభించారు. పలువురి లబ్దిదారుల ఇళ్ళ నిర్మాణంకు మొగ్గు పోశారు. అలాగే లబ్దిదారులకు ఇంది రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంచాయతీ కార్యదర్శి కండెల నరేష్ అందజేశారు. ఈ సందర్బంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మంగ్లారపు నవీన్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇళ్ళు మంజూరు చేసి, నిధులు కేటాయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు మంగ్లారం తుక్కన్న తదితరులు ఉన్నారు.ఆర్మూర్‌లోఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారు లు ఇళ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని ఆర్మూర్ ప్రత్యేక అధికారి, డీసీవో శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవా రం ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్లకు మార్క్ అవుట్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శివాజీ, మాజీ సర్పంచ్ సుర్భిర్యాలజీవన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం పాల్గొన్నారు. సాలూరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటి వరకు ప్రారంబించని వారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంబించాలని మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్తెపు శంకర్, సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు. నవీపేటలో గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి గోవింద్, ఎంపీడీవో నాగనాథ్, ఏపీఎం మహేష్ కుమార్, రవీందర్ నాయక్, హౌసింగ్ ఏఈ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం ఎంపీడీవో రాములు నాయక్ ముగ్గు పోశారు. కమ్మర్‌పల్లి లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టి అమలు జరుపుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వగం పెంచాలని కమ్మర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐకేపీ ఏపీఎం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు. ముప్కాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరిత గతిన చేపట్టాలని ఎంపీడీవో విజయ భాస్కర్ సూచించారు. వేల్పూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సామూహిక ముగ్గుల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఐకేపీ సీసీ రవి,పంచాయితీ కార్యదర్శి వినోద్, వీవోఏలు మాధురి, కావ్య, లావణ్య, ఆయా మహిళ సంఘాలు వీడీసీ సభ్యులు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి కమిటీల తీరు మారాలి

నిజామాబాద్ లీగల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):గ్రామ అభివృద్ధి కమిటీల వారు జీవనవిధానానికి హానికరంగా మరాయని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ్ భాస్కర్ రావు అ న్నారు .ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో గ్రామ సర్వ జన సంగం విడిసి మాదిగ కులస్థులను సామాజిక బహిష్కరణ చేసిన విషయాన్ని బాధిత కుటుంబాలు న్యాయసేవ సంస్థకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిసంధ్యారాణి, గ్రామ రేవున్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ లను జిల్లాకోర్టు ప్రాంగణంలోని తన కార్యాలయానికి పిలిపించుకున్న న్యాయాధికారి వారితో సా మాజిక బహిష్కరణకు దారితీసిన పరిస్థితులు, వీడీసీ ఆధిపత్య ధోరణి, చట్ట విరుద్ధ చర్యలులపై వారినుంచి విషయ సేకరణ చేశారు. గ్రామస్థాయిలో అధికారులుగా ఉన్నవారు అదే గ్రామంలో కొందరు చట్టానికి అతీతంగా ఉంటు, మేము చెప్పిందే చట్టం అంటు ఉంటే పై అధికా రులకు నివేదికలు ఇవ్వాల్సినవారు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటే ఎలా అంటు ప్రశ్నించారు.సుర్బిర్యాల్ వీడీసీ ఒక కులంనే లక్ష్యంగా చేసుకుని సాంఘిక బహిష్కరణ చేయ డం నేరపూరిత చర్యేనని ఆయన అన్నారు.గ్రామంలో గ్రా మస్థులందరి భాగస్వామ్యంతో నిర్మించిన మడిగెలను ఒక సామాజిక వర్గానికి ఇవ్వకుండావ్యవహరించడం అన్యా యమేనని తెలిపారు. మడిగెలను గ్రామ పంచాయతీ అధి కారిక అనుమతి ఉన్నదా లేదా తేల్చి ఒకవెల అనుమతి లేకుంటే నోటిస్ జారీ చేసి సీజ్ చేయాలని సూచించారు. వీడీసీలు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యతిరేకించా ల్సిన గ్రామాలలోని యువతలో చైతన్యం కానరావడం లే దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను తయారు చేసుకుని ఉన్నతాధికారులతోపాటు, న్యాయసేవ సంస్థకు అందజేయాలని తెలిపారు. వీడీసీ తిరోగమణ చర్యలకు చట్టంతోనే సరి చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు.క్షేత్రస్థాయిలోవిధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధి కారులు, నీటి పారుదల అధికారులు అందరు తమకున్న అధికా రాలను వినియోగించుకుని వీడీసీల ఆధిపత్యాన్ని అంతం చేయడా నికి సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీడీసీలు కోర్టుల విచారణకు దొరికితే కారగార ఊచలను లెక్కిం చాల్సి ఉంటుందనే విషయాలు వారికితెలియ జేయాలని వారితో అన్నారు.వీడీసీలు చట్టవ్యతిరేకపోకడలను విడనాడాలి అని పేర్కొన్నారు.

అనుమతి లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వారిపై కేసు

నవీపేట,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాసర రోడ్డు మూల మలుపులో డీ50 ప్రధాన కాలువ సరిహద్దులో మంగళవారం అర్ధరాత్రి అనుమతి లేకుండా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వినయ్ తెలిపారు. ఇటీవల ప్రధాన కాలువ పక్కన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న రజక సంఘం నాయకులకు ఉన్నతాధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ వారు అర్ధరాత్రి సమయంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఎస్ఐ పేర్కొన్నారు. ఇరిగేషన్ ఏఈఈ శ్రీధర్ ఫిర్యాదు మేరకు కామయ్య, భోజన్న, నర్సింగ్, ప్రసాద్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మొక్కలు నాటి వాటిని ప్రతి ఒక్కరూ సంరక్షించాలి


బోధన్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీనివాస కాలనీ సొసైటీలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇందూర్ హైస్కూల్ వ్యవస్థాపకులు కొడాలి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శాఖమూరి వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు మర్కల్ అర్జున్, కార్యదర్శి బిందు, శంకర్, సంజీవ్‌లతో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు

● చోద్యం చూస్తున్న అధికారులు

రెంజల్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి):గ్రామాల్లో మద్యం ఏరులైపారుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పేద కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి. మద్యం మాఫియాను పెంచి పోషిస్తున్న అధికారులు ఇకనైనా నిద్ర మత్తు వీడి గ్రామాల్లోని బెల్ట్ షాపులపై దాడులు జరిపి వాటిని నియంత్రించాలని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న అధికార యంత్రాంగం ఏం చేస్తున్నారని మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఒక్కోక్వాటర్ బాటిల్‌పైన రూ.10 నుంచి 20వరకు అదనంగా వసూలు చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల గొడవలు జరుగుతున్నాయని గ్రామీణ యువకులు అధిక సంఖ్యలో మద్యానికి బానిసలై చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. గ్రామాలలో రాత్రి 7దాటితే మహిళలు బయటకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

లయన్స్ క్లబ్‌లో అన్నదానం

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు లయన్స్ బసవేశ్వర్ రావు, పావులూరి వెంకటేశ్వర్ రావు, పావులూరి సుబ్బారావు, జెర్సీ తన్నీరు సుబ్బారావు, నూరబత్తుని శ్రీనివాస్ రావులతో లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అసభ్య మెసేజ్‌లు పంపిన వ్యక్తిపై కేసు

బాన్సువాడటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):బాన్సువాడ పట్టణానికి చెందిన ఓ మహిళకు అసభ్య మెసేజ్‌లు పంపిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బాన్సువాడ పట్టణ సీఐ అశోక్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు వ్యక్తి గత కొన్ని రోజుల నుండి మహిళకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో, ఆ మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మహిళ అందించిన ఫిర్యాదు మేరకు ఆ వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా మహిళలను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా కానీ వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్ హెచ్చరించారు.

పిల్లలకు బెల్టుల అందజేత

వర్ని,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి):మండలంలో తగిలేపల్లి ప్రాథమికోన్నతపాఠశాలలో గురువారం విద్యా ర్థిని, విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డిని గ్రామ కమిటీ చైర్మన్ గుజ్జ శంకర్, విండోవైస్ చైర్మన్ తొంటశంకర్‌లు సన్మానించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం రత్నాకర్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్నం భోజనం పట్ల నిర్లక్ష్యం తగదు

● సాలూరా మండల ప్రత్యేక అధికారి సురేష్


రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

సాలూర,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పట్ల నిర్లక్ష్యం తగదని నాణ్యతను పాటించాలని సాలూర మండల ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు. బుధవారం సాలూర మండలంలోని హున్సా పాఠశాలలో ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సాలూర విద్యాశాఖ అధికారి మంజూష, ఏపీఎం సాయిలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మహిళా సంఘాల ఉత్పత్తులను ఆదరించాలి

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ మహిళ సంఘా టల సభ్యులను పేదరికం నుంచి బయటకు తీసుకు రావడానికి మెప్మాద్వారా పేదరిక నిర్మూలనకార్యక్రమాలను అమలుచేస్తుందని బోధన్ మున్సిపల్‌కమిషనర్ రాజు అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూమహిళ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను, ఆహార పదార్థాలను ప్రదర్శించడం, అమ్మడం కొరకు ప్రత్యేకంగా మహిళ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన మేళ, ఫుడ్ ఫెస్టివళ్లను ఏర్పాటు చేసి వాటిని మార్కెట్‌లో ప్రచారం కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో ఆదేశాల మేరకు మెప్మా మహిళ సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి ఫుడ్ ఐటమ్స్, ఆహార పదార్థాలు, స్వీట్లను మహిళ సంఘాల సభ్యుల ద్వారా కొనుగోలు చేయాలని తద్వారా వారికి ఆదాయం సమకూరుతుందన్నారు. కాబట్టి అందరు కూడా స్థానిక మహిళ సంఘ సభ్యులను ప్రోత్సాహించాలన్నారు.

ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ

రుద్రూరు,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు ఇంటింటి జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు అలపాటిహరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, ఉపాధ్యక్షులు భోజిగొండ అనిల్, జీలకర్ర విజయ్, కోశాధికారి కటిక రామ్‌రాజ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివప్రసాద్,నారోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందు తాగి యువకుడి దుర్మరణం

రామారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి గ్రామానికి చెందిన పోగుల నాగరాజు (37) కొంత కాలంగా మద్యం, పేకాట అలవాట్లకు బానిసై మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఎస్సై కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. యువకుడు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసిక ఒత్తిడికి గురై ఆగస్టు 1వ తేదిన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆగస్టు 9వ తేదిన గుర్తు తెలియని గడ్డి మందు తాగిన పరిస్థితిలో కుటుంబ సభ్యులు గుర్తించి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెడికేర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచి మృతి చెందాడు. మృతుడికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై లావణ్య వివరించారు.

పోచంపల్లిలో సీడ్ బాల్ క్యాంపెయిన్ కార్యక్రమం

వేల్పూర్ ,ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పోచంపల్లిలో బుధవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సీడ్‌బాల్ క్యాంపెయిన్ (విత్తనాల బంతులు) కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో విత్తన బంతులు తయారు చేయించి గ్రామ కమిటికి చెందిన కామన్ ల్యాండ్‌లో విద్యార్థులతో వేయించారు. ఈ విత్తన బంతులు వేయడం ద్వారా వర్షం పడ్డప్పుడు అనుకూలమైన వాతావరణం విత్తన బంతులో ఉన్న విత్తనానికి అందినప్పుడు మొలకెత్తి పర్యావరణం కాపాడడానికి దోహద పడుతుందని వివరించారు. విత్తన బంతులు తయారు చేసుకోవడానికి 60 శాతం ఎర్రమట్టి, 30 శాతం కంపోస్టు, 10 శాతం బొగ్గు పొడి లేదా బూడిద, కొంత నీటిని కలుపుకుని మిశ్రమం చేసి చిన్నబంతి చేసుకుంటు విత్తనాన్ని మధ్యలో పెట్టి గుండ్రంగా చేసుకోవాలన్నారు.నీడలోఒక టి రెండు రోజులు ఆరబెట్టి తర్వాత ఆ బంతులు మనకు కావాల్సిన చోట చల్లుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ప్రోగ్రాం మేనేజర్ ఉదయ్, ఉపేంద్ర, సీఆర్‌పీలు శ్రీనివాస్, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.


విత్తనాల బంతులను చల్లుతున్న విద్యార్థులు

దేశ సంపదను కార్పొరేట్ల చేతుల నుంచి కాపాడుకుందాం

నవీపేట,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నామని సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. 1942 ఆగస్టు 13న మహాత్మ గాంధీ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారని అదే స్ఫూర్తితో తాము కార్పొరేట్‌లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్, గోవింద్, ఆంజనేయులు, మహబూబ్, రాధ పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు పాటించాలి


ఏర్గట్లలో మాట్లాడుతున్న ఎస్సై పడాల రాజేశ్వర్

ఏర్గట్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పడాల రాజేశ్వర్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఉన్నందున పోలీసులు సూచించిన సూచనలు తూచ తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలగ్రామాలకు చెందిన పలు సంఘాల సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గొల్లపేట ఇందిరమ్మ కాలనీని వార్డుగా ప్రకటించాలి

కమ్మర్‌పల్లి ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల వరకు కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని గొల్లపేట ఇందిరమ్మ కాల నీని 15వార్డుగా ప్రకటించాలని కమ్మర్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు.అధికారులు ఇందిరమ్మ కాలనీ వాసులఇబ్బందులను గుర్తించి ఈకాలనీని ప్రత్యేక (15వ) వార్డుగా ప్రకటించాల ఈ విషయం ఎన్నికల కమిషన్‌కు చేరవేయాలని పేర్కొన్నారు. ఆమేరకు ఎంపీడీవో రాజా శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

పచ్చల నడ్కుడలో పార్వతి పరమేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన


విగ్రహ ప్రతిష్ఠాపనలో అన్వేష్‌రెడ్డి

వేల్పూర్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):పచ్చల నడ్కుడలోని కోదాండ రామాలయ ఆవరణలో నిర్మించిన ఆలయంలో బుధవారం పార్వతి పరమేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ కర్మణహవచనం మంత్రమూర్తి శిఖర ప్రాణప్రతిష్ట దృక్‌బలి, బూత బలి పూర్ణాహుతి , అవభృతం కార్యక్రమాలతో పాటు పార్వతి పరమేశ్వర శాంతి కళ్యాణ మహోత్సవం భక్తుల శివనామ స్మరణ మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితుడు కోచగంటి శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణలతో హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వంటి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాండ రామాల కమిటి చైర్మన్ అంకన్నగారి జనార్ధన్,గ్రామకమిటి, ఆలయకమిటి సభ్యులు, గ్రామ ప్రముకులు, భక్తులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సుభాష్‌నగర్/జక్రాన్‌పల్లి/ముప్కాల్/ఆర్మూర్/కమ్మర్‌పల్లి/కోటగిరిఆగస్టు13(ఆంధ్రజ్యోతి)మాదక ద్రవ్యాల నివారణపై నగరంలోని జీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల మాదక ద్రవ్యాల కమిటీ సమన్వయకర్త రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజాన్ని మాదక ద్రవ్య రహిత సమాజంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర ముఖ్యమైందని అన్నారు. క్రమ శిక్షణ కలిగిన అలవాట్లను ఏర్పర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రామకృష్ణ, రామ స్వామి, రంగరత్నం, రాజేష్, వినయ్‌కుమార్, నహెద బేగం, రంజిత, దండుస్వామి, రమేష్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, పూర్ణచందర్ రావు, వెంకటరమణ, సుధాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.ఆర్మూర్‌మున్సిపల్ పరిధి పెర్కిట్ లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు మాదక ద్రవ్యాల నివారణ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసైబంగారు భవిష త్తు పాడుచేసుకోవద్దని బాల్కొండ ఎస్సై శైలేందర్ విద్యార్థులకు సూచించారు.అంతే కాకుండా ఇవ్ టీజింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసినచో విద్యార్థులు తమకు 1908 నంబర్‌కు ఫోన్‌చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజియోద్దిన్ అస్లాం, ఎంఈవో బట్టు రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో మాదక ద్ర వ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సైమాలిక్ రహ్మాన్ అన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో గంజాయి, డ్రగ్స్‌లాంటి మత్తుపదార్థాలు జోలికి వెల్లకుండా బాగా చదివి ప్రయోజకులు కావాలని కమ్మర్‌పల్లి ఎస్సై అనీల్‌రెడ్డి అన్నారు.కోటగిరిలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోటగిరి ఎస్సై సునీల్ సూచించారు. కోటగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఎస్సై సునీల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆలూర్ ,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రాబోయే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలూర్ తహసీల్దార్ రమేష్ సూచించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు, చెరువులు,కుంటలు వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా పడిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. పాత కట్టడాలు పాడుబడిన ఇళ్లు, గోడలు, వర్షాల తాకిడితో కూలిపోవచ్చని అటువంటి సందర్భాల్లో వెంటనే తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

మోస్రా,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బుధవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుని, గోపికల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రియాంక, స్వప్న అకాడమిక్ ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవ్య
కుటుంబ కదంబం
గురువారం
14 ఆగస్టు 2025





"విదేశీయుల పాలన నుంచి భారతదేశ విముక్తి లక్ష్యంగా సాగిన పోరాటాలు, ఉద్యమాలు, మహనీయుల త్యాగాల ఫలితం ఈనాడు మనమంతా అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు. తెలుగు నేల మీద సంఘ సంస్కరణోద్యమం, జాతీయోద్యమం కలగలిసి... మానవీయ విలువలకు పట్టంకట్టిన అద్భుతమైన కాలం అది. ఆ మహత్తర ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షులు మాత్రమే కాదు, అందులో భాగస్వాములు... గుత్తా జవహరీబాయి, రావూరి మనోరమ, ఏటుకూరి కృష్ణమూర్తి. 'స్వరాజ్యం మా జన్మహక్కు..' అని నినదించి జైలుకు వెళ్లిన, ఆ ముగ్గురు స్వాతంత్ర్య సమరయోధులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నవ్య' పలకరించింది.

ఆ త్యాగాలకు ఏదీ విలువ?

రహస్యంగా పత్రికలు బట్వాడా చేశా...

- ఏటుకూరి కృష్ణమూర్తి, 104 ఏళ్లు

"సామాజిక మార్పును కోరే కమ్యూనిస్టులే కలసి పని చేయలేకపోతున్నారు. ఇక సామాన్యులు ఐకమత్యంతో ఉండాలని కోరుకోవడం అత్యాశ అవుతుందేమో. గుంటూరు టౌన్ హైస్కూల్లో ఎస్ఎల్సీ చదువుతున్న రోజుల్లో 'క్విట్ ఇండియా' ఉద్యమానికి మద్దతుగా మేము నిరసన సభ నిర్వహించాం. కొందరు స్నేహితులం కలసి లాలాపేట పోలీస్ స్టేషన్‌మీద జాతీయ జెండా ఎగరేశాం. దాంతో పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి గుంటూరు సబ్ జైలులో నిర్బంధించారు. మాకు సంఘీభావంగా స్థానికులు పెద్ద సంఖ్యలో పరామర్శకు వస్తుండడంతో... మమ్మల్ని బాపట్ల, మంగళగిరి... అలా రకరకాల ప్రదేశాలు తిప్పారు. మేము నాలుగు నెలలకు పైగా జైలు జీవితం గడిపాం. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారి మనుమలు నాకు మంచి స్నేహితులు. వారి ఇంటికి తరచుగా వెళ్లేవాణ్ణి. మరోవైపు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు లాంటి నాయకులను కలిసేవాణ్ణి.



ఆర్మీలో తిరుగుబాటు...

మా బాబాయి ఏటుకూరి జోగిరాజు సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నేనూ జాతీయోద్యమంలోకి వెళ్లాను. విజయవాడ నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ 'స్వతంత్ర భారత్' పత్రిక ప్రచురించేది. ఆ పత్రికను గుంటూరులోని జాతీయోద్యమ నాయకులకు పంచే బాధ్యత నాది. అలా రహస్యంగా చాలాకాలం ఆ పత్రికల్ని బట్వాడా చేశాను. కొన్నాళ్లకు 'బ్రిటిష్ - ఇండియా ఆర్మీ'లో చేరాను. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రాయల్ ఇండియన్ నేవీ సైనికులు తిరుగుబాటు ప్రారంభించారు. వారికి మద్దతుగా నేనూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నాను. మమ్మల్ని అరెస్టు చేసి, లాహోర్ జైల్లో కొన్నాళ్లు నిర్బంధించారు. దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత మమ్మల్ని విడుదల చేశారు. ఆ వెంటనే ఆంధ్రా రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో చేరాను. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు నావంతుగా సహకారం అందించాను. ప్రస్తుతం స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. రోజూ దినపత్రికలే నా కాలక్షేపం."

అమ్మతో కలసి జైలుకెళ్లాను

- రావూరి మనోరమ, స్వాతంత్ర్య సమరయోధురాలు, 98 ఏళ్లు

"సొంత గొడవే కానీ స్వాతంత్ర్యోద్యమ విలువలు ఈనాడు పట్టినదెవరికి? ఆనాడు అంతా ఒక్కటై దేశంకోసం పోరాడాం. ఈనాడు ఎవరికి వారు గొప్పగా బతకాలని ప్రతిబక్కరూ ఆరాటపడుతున్నారు. వ్యక్తిగత స్వార్థం పెరిగింది. మనం ఇవాళ అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు తమకు పుట్టుకతోనే వచ్చినవేనన్నది ఈ తరం అభిప్రాయం. అవి ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించాయన్న కనీస స్పృహ, ఆలోచన నేటి యువతీ, యువకుల్లో లేకపోవడం బాధాకరం. ఉద్యోగరీత్యా ఎన్నో మంచి అవకాశాలను సునాయాసంగా వదిలి జాతీయోద్యమానికి అంకితమయ్యారు మా నాన్న గోపరాజు రామచంద్రరావు (గోరా). సమాంతరంగా ఆంధ్ర దేశంలో కుల నిర్మూలనోద్యమానికి నాయకత్వం వహించారు. నాస్తికోద్యమంలో ఆయనకు శిష్యుడైన రావూరి అర్జునరావుతో నాకు వివాహం జరిపించి గొప్ప ఆదర్శవాదిగా నిలిచారు. ఇప్పుడు ఆ నిబద్ధత, చిత్తశుద్ధి, నిజాయితీ సమాజంలో పెద్దగా కనిపించడం లేదు.

క్విట్ ఇండియా పోరాటం...

ఒక్క స్వాతంత్ర్య పోరాటమే కాదు, సామాజిక మార్పు కోసం మా నాన్న తలపెట్టిన ప్రతి సంఘ సంస్కరణ ఉద్యమంలో అమ్మ సరస్వతీ గోరాతో పాటు మేమంతా పాల్గొన్నాం. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో విజయవాడలోని ఒకచోట అమ్మ, మా మేనత్త సామ్రాజ్యంతో పాటు నేను, మరి కొంతమంది మహిళలం సమావేశమయ్యాం. అప్పుడు నా వయసు 14 ఏళ్లు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిస్తూ ర్యాలీకి అలా కదిలామో లేదో... మమ్మల్ని పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ సబ్ జైలులో కొన్ని రోజులు నిర్బంధించిన తర్వాత... మమ్మల్ని రాయవెల్లూరు జైలుకు తరలించారు. కారాగారం అనే మాటే గానీ... ఆట, పాటలతో చాలా సందడిగా ఉండేది. ఒకరితో ఒకరు ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో మెలిగేవాళ్లు. జైలర్లు కూడా మమ్మల్ని చాలా గౌరవంగా చూసేవారు. ఆ ఆరునెలల జైలు జీవితం మరచిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది.

మహాత్ముడు నిర్ణయించిన ముహూర్తం...

అర్జునరావుతో నాకు వివాహం నిశ్చయించిన తర్వాత ఆ విషయాన్ని గాంధీగారికి మా నాన్న చెప్పారు. బులుసు సాంబమూర్తి గారి ద్వారా నా ఇష్టాయిష్టాలను తెలుసుకున్న తర్వాత... సేవాగ్రామ్‌లో తన చేత ుల మీదుగా మా పెళ్లి జరిపిస్తానని మహాత్మా గాంధీ మాట ఇచ్చారు. అయితే... రెండేళ్లు ఆగమన్నారు. నాకు తూర్పుగోదావరి జిల్లాలోని కస్తూర్బా ఆశ్రమంలో జీవన నైపుణ్యాల శిక్షణ ఇప్పించాల్సిందిగా ఆదేశించారు. అర్జున్‌రావును తన వెంట వార్ధాకు తీసుకువెళ్లారు. ఏడాది తర్వాత ఒక రోజు... 1948, మార్చి 13న మా వివాహానికి మహాత్మాగాంధీ ముహూర్తం ప్రకటించారు. అంతా సవ్యంగా సాగుతోందని అనుకుంటున్న సమయంలో... ఆ ఏడాది జనవరి 30న గాంధీ హత్యకు గురయ్యారు. బాపూజీ లేకపోయినా, ఆయన నిర్ణయించిన ముహూర్తానికి సేవాగ్రామ్‌లోని కస్తూర్బా కుటీరం దగ్గర ఆనాటి దేశ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ లాంటి మహనీయుల సమక్షంలో... అర్జునరావు, నేను నూలుదండలు మార్చుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాం. అతిథులకు వేపిన వేరుశెనగపప్పు, బెల్లం పంచారు.

లోక్‌నాయక్ పరామర్శ...

వివాహానంతరం కృష్ణాజిల్లా వానపాములలో కొన్నాళ్లు ఉన్నాం. ఆ సమయంలో నా యోగక్షేమాలు తెలుసుకోవడంకోసం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణగారు ఆ ఊరు వచ్చారు. గ్రామంలోని దళితవాడలో మేము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చూసి మెచ్చుకొన్నారు. తర్వాత 1960 నుంచి నలభై ఏళ్లకు పైగా గుడివాడలో 'అంబేద్కర్ హరిజన బాలికా వసతి గృహం' నడిపాం. వారందరికీ నేనే స్వయంగా వండి వడ్డిస్తే, అమ్మాయిల చదువు బాధ్యతను అర్జునరావు చూసుకున్నారు. అలా ఎంతో మంది నిరుపేద అమ్మాయిలకు తల్లిదండ్రులుగా మారి, చేతనైన సాయం అందించడానికి ప్రయత్నించాం. ఒంట్లో ఓపికున్నంత కాలం పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని, నాస్తికవాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశాం. ఇప్పుడు మా పిల్లలు మిలాప్, చునావ్, సాదిక్, పవర్, అమ్మాయి నూయజ్ కలసి 'మార్పు' ట్రస్ట్ ద్వారా కొన్నిసామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు

- గుత్తా జవహారీ బాయి, 102 ఏళ్లు

"పెద్ద వయసు వల్ల కాలు బయట పెట్టలేకపోయినా, బయట ఏం జరుగుతోందో నాకు తెలుసు. టెలివిజన్‌లో ముఖ్యమైన వార్తలు ప్రతిరోజూ తప్పనిసరిగా చూస్తాను. నేటి రాజకీయాలు బాగోలేవు. అంతా స్వార్థం, అవినీతి, నిలకడలేనితనం. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు అయినా... ఈ దేశంలో ఇంకా కూడు, గూడులేనివారు ఎంతోమంది ఉన్నారంటే, సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదనే కదా అర్థం! ఏమయ్యాయి ఆనాటి స్వాతంత్ర్యోద్యమ ఆశలు, ఆకాంక్షలు? జాతీయోద్యమంలో మా కుటుంబం మొత్తం పాల్గొని జైలుకు వెళ్లింది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కారణంగా నా భర్త గుత్తా సుబ్రహ్మణ్యం సోదరులు రామానుజయ్య, రాఘవయ్య, చలమయ్య, మా ఆడపడుచు రాజారత్నం, నా పెద్ద తోటి కోడలు సుందరమ్మ... వీరంతా జైలు శిక్ష అనుభవించారు. సుందరమ్మ అయితే విష జ్వరంతో బాధపడుతూ రాయవెల్లూరు జైలులోనే మరణించింది. 'బ్రిటిష్ ప్రభుత్వం నశించాలి', 'స్వాతంత్ర్యం కావాలి' అని రోడ్డుమీద నినాదాలు చేసినందుకు నన్నూ అరెస్టు చేసి, కొద్దిరోజులు జైల్లో ఉంచారు.

నేతాజీకి మా నాన్న స్నేహితుడు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు మా నాన్న గుంటూరు సుబ్బారావు మంచి స్నేహితుడు. కోల్‌కతా ఒరియంటల్ కాలేజీలో వారిద్దరికీ పరిచయం. వారిమధ్య చాలాకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిచాయి. నేతాజీ స్ఫూర్తితో మా నాన్న కూడా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. నాన్నకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సత్సంబంధాలున్నాయని తెలిసి పోలీసులు చాలారోజులు ఆయనను వెంటాడారు. అటు నా పుట్టింటివారు, ఇటు మెట్టినింటి వారు స్వాతంత్ర్యోద్యమంతో పాటు సంఘ సంస్కరణోద్యమంలోనూ భాగమయ్యారు. ఇప్పుడు ఆ విలువలను కొనసాగించడానికి యువత ముందుకు రావాలి. మహనీయుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి."

• **సాంత్వన్,** ఫొటోలు: హరిప్రేమ్

అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

● నిజామాబాద్ కలెక్టర్

మోపాల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్ష సూచనల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్‌పల్లి, పాల్దా గ్రామాలలో కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తిర్మన్ పల్లి రైతు వేదికను కలెక్టర్ సందర్శించగా, వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ) అందుబాటులో లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రైతు వేదికకు తాళం వేసి ఉండడం, పలువురు రైతులు బయట నిరీక్షిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందుకు ఫోన్ చేసి అక్కడికి పిలిపించారు. అదే సమయంలో ఏఈఓ కూడా చేరుకోగా, రైతు వేదిక వద్ద రైతులకు అందుబాటులో లేకుండా ఎక్కడికి వెళ్లావంటూ కలెక్టర్ నిలదీశారు. అనంతరం కలెక్టర్ తిర్మన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, పనితీరును పరిశీలించారు.



అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అక్కడి నుండి పాల్దా గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వంటగదిలోకి వెళ్లి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. కాగా, పాఠశాలకు 30 మంది విద్యార్థులు హాజరవగా, ముఖ గుర్తింపు విధానం ద్వారా 25 మంది విద్యార్థులు హాజరు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయడాన్ని గమనించిన కలెక్టర్ మిగతా విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ హాజరు విషయమై ప్రధానోపాధ్యాయుడు సుమన్ రెడ్డిని ప్రశ్నించారు. సాంకేతిక కారణాల వల్ల నమోదు కాలేదని హెచ్.ఎం తెలుపగా కలెక్టర్ తన సమక్షంలో విద్యార్థుల హాజరును ఎఫ్ఆర్ఎస్ విధానంలో నమోదు చేయించారు. అనంతరం సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. రైతులకు ఇప్పటికే పూర్తి స్థాయిలో యూరియా ఇతర ఎరువులను అందజేశామని సొసైటీ సీఈఓ రాకేష్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాల్దా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందరూ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

నాలుగు రోజుల్లో భారీ వర్షాలు

● ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి

ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాబోయే నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన మేరకు అధికారులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని టోల్ ఫ్రీ నెంబర్ 9492022475 ఏర్పాటు చేశామని డివిజన్ స్థాయిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో కమిషనర్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, మండల పరిషత్, అగ్నిమాపక శాఖ, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో పార్థ సింహారెడ్డి

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

» మద్నూర్ మండల ప్రత్యేక అధికారి

మద్నూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించడంతో ఉమ్మడి మద్నూర్ మండలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మద్నూర్ మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయా శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలు భారీ వర్షంలో వాగులు దాటడం, విద్యుత్ స్తంభాలను తాకడం, చెట్ల కింద ఉండటం చేయరాదనీ సూచించారు. తహసీల్దార్ కార్యాల యంలో హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. (హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్ 08464-293099) ఈ సమీక్షా సమావేశంలో తహసీల్దార్ ఎం.డి.ముజీబ్, ఎంపీడీవో రాణి, ఏవో రాజు, మండల ఇరిగేషన్, విద్యుత్, మండల ఎస్‌హెచ్‌వో విజయ్, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి



మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయండి

జుక్కల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారుల వద్ద అధికారులు, నాయకులు డబ్బులు తీసుకోవద్దని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులకు ఇబ్బందులు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. అధికారులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇల్లు పరిశీలించి సాయ సహకారాలు అందించాలి. జుక్కల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి త్వరలోనే నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలని ఆయన అధికారుల కోరారు. వివిధ శాఖల అధికారులు నియోజవర్గంలో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించాలని ఆయన సూచించారు.

పోస్టాఫీస్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

● ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బీజేపీ నాయకుల వినతి

నందిపేట, ఆగష్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో నిర్మిస్తున్న పోస్టాఫీస్ పనులను వేగవంతం చేయించాలని బుధవారం ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గడ్డం చిన్నారెడ్డి, కొహినూర్ భోజన్న, వీరేశం, దమ్మాయి సుధాకర్, సూది సాయికుమార్, పంచరెడ్డి ఏర్రన్న, మంగ్లారం నవీన్, శ్రీనివాస్ ఉన్నారు.

డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు వ్యాపారులు దినేష్‌రెడ్డి, హితేన్, లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని అర్వింద్ నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. డ్రైపోర్ట్‌తో పాటు ఇతర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో దినేష్‌రెడ్డి, హితేన్, లక్ష్మణ్, స్రవంతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు

బోధన్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బోధన్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం 70లక్షలు మంజూరు చేసినందుకు ఎంపీ ధర్మపురి అరవింద్‌కు బోధన్ బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం బోధన్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్, రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ జిల్లా కేంద్రంలో ఎంపీ అరవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోధన్ రాజకీయ పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు ఏనుగంటి గౌతం, బీజేపీ నాయకులు గుంత గంగాధర్, కస్తాలింగం తదితరులున్నారు.

నిజామాబాద్ రెవెన్యూ డివిజన్‌లో కంట్రోల్ రూమ్

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 24గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటూ ఈనెల 13 నుంచి 16 వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ ఆర్‌డీవో రాజేందర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 రాత్రి 8గంటల నుంచి ఈనెల 16 ఉదయం 8గంటల వరకు సిబ్బందిని నియమించామని వర్షాల వల్ల ఎవరైనా ఇబ్బందులు పడితే 08462-295459 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఈనెల 15న జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు.

మాదక ద్రవ్యాలపై వ్యతిరేక ప్రతిజ్ఞ

ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల జోలికి పోమని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, సిబ్బంది బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. నషాముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాల విద్యార్థు చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. తమ పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసు యంత్రాంగానికి సమాచారం ఇచ్చి, సమాజ రక్షణకు తోడ్పడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకాంత్, కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయకర్త డాక్టర్ శంకరయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. బుధవారం నీటి పారుదల శాఖ ఏఈఈ శ్రీనివాస్, ఏఈఈ సుష్మిత మాట్లాడారు. బోధన్, సాలూర కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను, సబ్ డివిజన్ ఆఫీస్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైన సమస్యలు వస్తే 9550649689, 7893059397లను సంప్రదించాలన్నారు.

జాగ్రత్తలు పాటించాలి..

సుభాష్‌నగర్: రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ సూచనతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్దకు వెళ్లవద్దని తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరద ఉద్రిక్తిత తలెత్తిన సందర్భంలో పోలీస్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టి ప్రాణనష్టం లేకుండా చూడాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, వ్యవసాయం, గ్రామాభివృద్ధి, పశుసంవర్థక, ప్రజారవాణా, నీటిపారుదల శాఖ వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర సమయంలో డయల్ 100కు పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వీడీసీల ఆగడాలను అరికట్టాలి



సుర్బిర్యాల్ గ్రామం(ఫైల్)

సుభాష్‌నగర్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలను అరికట్టాలన్నారు. పౌరుల జీవన విధానానికి హానికరంగా మారాయని జిల్లా న్యాయసే వాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ్ భాస్కర్‌రావు అన్నారు. ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో గ్రామ సర్వజన సంఘం మాదిగ కులస్తులను సామాజిక బహిష్కరణ చేసిన విషయాన్ని బాధిత కుటుంబాలు న్యాయసేవా సంస్థకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఆర్ఐ ప్రమోద్ లను జిల్లా కోర్టు ప్రాంగణంలోని కార్యాలయానికి పిలిపించుకొని బహి ష్క రణకు దారి తీసిన పరిస్థితులు వీడీసీ ఆధిపత్య ధోరణి, చట్టవిరుద్ధ చర్యలపై వారి నుంచి వివరాలు సేకరించారు. గ్రామస్థాయిలో అధికా రులుగా ఉన్న వారు అదే గ్రామంలో చట్టానికి అతీతంగా ఉంటూ వా రు చెప్పిందే చట్టం అంటూ ఉంటే ఉన్నతాధికారులకు నివేదికలు ఇవ్వాల్సిన వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే ఎలా అని ప్రశ్నించారు. సాంఘిక బహిష్కరణ చేయడం నేరపూరిత చర్య అన్నారు. గ్రామంలో గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్మించిన మడగిగెలను ఒక సామాజిక వర్గానికి ఇవ్వకుండా వ్యవహరించడం అన్యాయమన్నారు. మడిగెలకు గ్రామ పంచాయతీ అధికారిక అనుమతి ఉందా లేదా అనేది తేల్చాలని లేకుంటే నోటీసు జారీ చేసి సీజ్ చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యకలాపాల పై సమగ్ర నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులతో పాటు న్యాయసేవా సంస్థకు అందజేయాలని తెలిపారు. వీడీసీ తిరోగమన చర్యలకు చట్టంతోనే సరిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు తమకున్న అధికారాలను వినియోగించుకొని వీడీసీల ఆధిపత్యాన్ని అంతం చేయడానికి సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీడీసీలు కోర్టుల విచారణకు దొరికితే కారాగార ఊచలను లెక్కించాల్సి ఉంటుం దనే విషయాలను వారికి తెలియజేయాలన్నారు.

నగరంలో డ్రైనేజీల పరిశీలన



డ్రైనేజీలను పరిశీలిస్తున్న కమిషనర్ దిలీప్‌కుమార్

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):నగర పాలక సంస్థ అధికారులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ దిలీప్ కుమార్ అధికారులను ఆదేశించారు. నాలుగు రోజులుగా వర్షాల నేపథ్యంలో డ్రైనేజీలను పొంగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి డ్రైనేజీలను పరిశీలించారు. నగరంలోని డ్రైనేజీలు పొంగిపొర్లే ప్రాంతాలను కలియ తిరిగారు. ముంపు ప్రాంతాల్లోని డ్రైనేజీలను జేసీబీతో చెత్తను తొలగింపజేశారు. లోతట్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అవసరమైన వెంటనే సహా యక చర్యలు చేపట్టేలా జేసీబీలు సిద్ధంగా ఉంచాలన్నారు.

రామాలయానికి రూ.25లక్షల ప్రొసీడింగ్



ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి)మండలంలోని ఇందలవాయి రామాలయ అభివృద్ధి కోసం రూ.25 లక్షలను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అందజేశారు.ఇందల్వాయిలో గల అతిప్రాచీనమైన లక్ష్మణ రహితసీతారామచంద్రస్వామి దేవాలయంఅభివృద్ధిలో భాగంగా రూరల్ నియోజక వర్గ శాసన సభ్యులు భూ పతిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన రాజగోపుర నిర్మాణానికి సుమారుగా రూ.25లక్షల ప్రొసీడింగ్ సాంక్షన్ చేసినందుకు ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ కులసంఘాలు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో భూపతిరెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి గ్రామ విడిసి సభ్యులు, ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఇందల్వాయి సహకార సంఘ చైర్మన్, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ అధ్యక్షులు, మాజీ ఆయకట్టు చైర్మన్, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

డిచ్‌పల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్, విండో డైరెక్టర్ హరిలాల్ (64) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య జమున, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు మాజీ సర్పంచ్ అంబర్‌సింగ్ నాయక్ తెలిపారు. హరిలాల్ అంత్యక్రియలు గురువారం వెస్లినగర్ తాండాలో జరుగుతా యని ఆయన తెలిపారు.

కేర్ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు



పరిశీలిస్తున్న టీయూ ఆడిట్‌సెల్ డైరెక్టర్ గంటచంద్రశేఖర్

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కేర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సును తెలంగాణ యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కాలేజీలో బీజెడ్‌సీ ఉర్దూ మీడియం విద్యార్థులు, అధ్యాపకురాలు అస్మా ఫిర్దోస్ ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన సదస్సును బుధవారం ఆయన సందర్శించారు. వివిధ రుగ్మతులు రావడానికి గల కారణాలను, వాటి నివారణ, నిరోధక చర్యలను విద్యార్థులు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సదస్సుల వల్ల విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, ప్రిన్సిపల్ బాలకృష్ణ, నరేష్, సందేష్, సందీప్, కొయ్యాడ శంకర్, విజయ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

● సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

మోపాల్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు నిజామాబాద్ రూరల్‌లోని మల్కాపూర్ (ఏ) గ్రామంలో వేగవంతంగా జరుగుతున్నాయి.గ్రామాల్లోని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఈ గ్రామంలో సుమారు 40 ఇళ్లను మంజూరు చేయగా 38 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి. ఇందులో భాగంగా 15 వరకు స్లాబ్ లెవల్ వరకు వచ్చాయి. మిగతా ఇళ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయి. నియోజక వర్గంలోని మండలంలో ఓ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. నిజామా బాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ గ్రా మాన్ని ఎంపిక చేసి మంజూరైన ఇందిరమ్మ నిర్మాణం పనులను వేగవంతం చేస్తున్నారు. ఇటీవల రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సందర్శించి లబ్ధిదారులతో స్వయంగా మాటా ్లడారు. గ్రామాల్లో ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు ఉన్నా యో వాటన్నింటిని ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారితో మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు. గత పాలకులు ఏ ఒక్కరికి కూడా ఇళ్లు ఇవ్వ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేదలకు ఇళ్లను మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలనే ఉద్దేశ్యంతోనే మహిళలను అన్ని రంగాల్లో రాణించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళలకే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఒక్కోక్క ఇంటికి 5లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని లబ్ధిదారులతో ఎమ్మెల్యే వివరించారు.



ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

● పేదల కల నెరవేరుతుంది: శ్వేత, లబ్ధిదారురాలు

ఎన్నో ఏళ్ల నుంచి ఇళ్లు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాం. ఇళ్ల కోసం దరఖాస్తులను కూడా పెట్టుకున్నాం. ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాలాంటి పేదవారికి ఇళ్లను మంజూరు చేసి కట్టుకోవడానికి రూ.5లక్షల మంజూరు చేయడం సంతోషంగా ఉంది. రూరల్ ఎమ్మె ల్యే మాఇంటికి వచ్చి పనులను పర్యవేక్షించడం సంతోషంగా ఉంది.

● ఎన్నో ఏళ్లకు ఇళ్లను నిర్మించుకుంటున్నాం: పత్తెమ్మ

చాలా ఏళ్ల తర్వాత ఇళ్లు నిర్మించుకుంటున్నాం. ప్రభుత్వం 5లక్షల రూపాయలు మంజూరు చేయడంతో ఇళ్లు నిర్మాణం పనులు చేపట్టాం. దశల వారిగా ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన నిధులు సరిపోవు మరో లక్షన్నర రూపాయలు కలుపుకొని ఇళ్లను కట్టుకుంటున్నా. ఇంటి నిర్మాణం చేపట్టడం వల్ల సంతోషంగా ఉంది.

ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఏపీఎం అనిల్ కుమార్ సూచించారు. బుధవారం డిచ్‌పల్లి మండలంలో నిఘన్పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఐకేపీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పనులు మహిళ సంఘాలు తొందరగా పూర్తి చేసుకుంటే కావాల్సిన రుణాలను డ్వాక్రా సంఘాల ద్వారా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబాలను పరామర్శ

డిచ్‌పల్లి:డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం, యానంపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిపరామర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చారు.సుద్దులంలో మూడు కుటుంబాలు, యానంపల్లిలో ఒక కుటుంబాన్ని ఆయన పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, విండో చైర్మన్ రాంచందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌గౌడ్, జావుర్, సాయాగౌడ్ ఉన్నారు.

మంత్రి లేక అనాథగా జిల్లా

(5వ పేజీ తరువాయి)

కేసీఆర్ పదేళ్లలో 2లక్షల 80వేల కోట్ల అప్పు చేస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే 2లక్షల 20వేల కోట్ల అప్పు చేసిందన్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ముఖ్యమంత్రి కూర్చుంటే. షాడో సీఎం సెక్రెటరియేట్‌లో కూర్చుంటున్నాడని అన్నారు. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి మంత్రి పదవి లేకపోవడంతో ఎక్కడా తిరగడం లేదన్నారు. రాష్ట్రంలో 70 కోట్ల కోడిగుడ్ల స్కామ్ జరిగిందన్నారు. దేశంలో మద్యంపై సగటున 463 రూపాయలు ఖర్చు పెడితే తెలంగాణలో సగటున 3600 రూపాయలు ఖర్చు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఇప్పటికీ చేపపిల్లల పంపిణీ జరగలేదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, ప్రభాకర్‌రెడ్డి, సిర్పరాజు, మస్తప్రభాకర్, నవీద్ ఎక్బాల్, చింతకాయల రాజు పాల్గొన్నారు.

బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బకాయి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి సంబందించిన జూలై నెల బిల్లు, గౌరవ వేతనం విడుదల చేసిందన్నారు. కానీ గత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. భోజనానికి సంబంధించిన బిల్లులు విడుదల చేయకపోగా నాణ్యమైన భోజనం పెట్టాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూంలను అర్హులకు కేటాయించాలి

● దినేస్ పటేల్ కులాచారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

సుభాష్‌నగర్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):రూరల్ నియోజకవర్గంలో గత 12 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్‌రూం కూడా ఇవ్వలేదని ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు పూర్తయినప్పటికీ ఇవ్వలేదన్నారు. కొన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కలెక్టరేట్ పక్కన ఖానాపూర్ గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించగా పూర్తయిఉన్నప్పటికీ లబ్ధిదారులకు కేటాయిం చకపోవడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. ఆగస్టు 14వ తేదీలోపు లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించకపోతే ఆగస్టు 15 తేదీన లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేస్తానని అధికారులకు అప్పుడే తెలియజేసామన్నారు.గడువు దగ్గర పడుతున్నందున ఆగస్టు 14 లోపు అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు కేటాయించాలని లేకపోతే ఆగస్టు 15నఉదయం11గంటలకు నిరుపేదలు, గరీబోల్లు, ఇండ్లులేని వారితో కలిసి స్వయంగా గృహప్రవేశం చేస్తామని తెలిపారు

17న అండర్- 11, 13, 15 బ్యాడ్మింటన్ ఎంపికలు

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):ఈనెల 17వ తేదీన అండర్ -11, 13, 15 బ్యాడ్మింటన్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి వాసు, కేవీ కిరణ్‌కుమార్‌లు తెలిపారు. నగరంలోని మోపాల్ ఫిట్నెస్ క్లబ్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి బాలబాలికల ఎంపికలు నిర్వహించి రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30లకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వివరాల కోసం 9848351255 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో
డిగ్రీ, పీజీ కోర్సులలో అడ్మిషన్ల గడువు పెంపు

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్‌లో డిగ్రీ,పీజీ కోర్సులలో అడ్మిషన్ల గడువు ఈనెల 20 వరకు పొడగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి, అధ్యయన కేంద్ర రీజినల్ కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం,బీఎస్సీపీజీలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంఏలో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేటీవ్, సోషియాలజీ, జర్నలిజం, తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ సబ్జెక్టులు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెస్సీలో మ్యాథమెటిక్స్‌తో పాటు ఈ సంవత్సరం నుంచి బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బీఎల్ఐఎస్‌ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2024-25 సంవత్సరం యూజీ, పీజీలలో అడ్మిషన్లు తీసుకున్న మొదటి సంవత్సరం విద్యార్థులు రినివల్ చేసుకోవడానికి ఈనెల 20వ తేదీ వరకు పొడగించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, ఫోటోలతో అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. మిగతా వివరాలకు 7382929612 నెంబర్‌ను యూనివర్సిటీ వెబ్‌సైట్ బీఆర్ఏఓయూఆన్‌లైన్.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమించాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):ప్రత్యేక తెలంగాణ తరహాలోనే 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని బీఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ అన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ బీసీ అని చెబుతూ ఎన్నో మార్పులు తీసుకొచ్చారని గొప్పలు చెప్పుకోవడం కాదని జనాభాలో అత్యధిక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టసభలో ఆమోదం అయ్యేటట్లు చేయాలని అన్నారు. దేశ జనాభాలో 10 నుంచి 15 శాతం ఉన్న ఆధిపత్య కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం తీసుకొచ్చారని అదే విధంగా 60 శాతం ఉన్న బీసీ కులాలకు రిజర్వేషన్ కల్పించడంలో నరేంద్రమోదీ వెనకడుగు వేస్తున్నారని అన్నారు. బీసీ కులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షుడు నర్సింలుగౌడ్, జనచైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్, బీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ లత, శ్రీనివాస్, అనిల్‌కుమార్, రాంచందర్, చంద్రగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం మైనార్టీ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల నాగారంలో 5, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.కిరణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ముందు వచ్చిన విద్యార్థులకే ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత భోజనం అందిస్తున్నామని తెలిపారు. అదనంగా అన్ని ప్రాథమిక సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తుంద ని తెలిపారు.క్రీడలు,ఎన్‌సీసీ శిక్షణకూడా అందించబడుతుందని విద్యా ర్థులు, తల్లిదండ్రులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కోటగిరిలో అఖండ హరినామ సప్తాహ

కోటగిరి,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని చావిడి గల్లీ హనుమాన్ మందిరంలో బుధవారం అఖండ హరినామ సప్తాహ ప్రారంభించారు. వారం రోజుల పాటు సప్తాహలో భజనలు, కీర్తనాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆయా గ్రామాల నుంచి మహరాజ్‌ల ఆధ్వర్యంలో సప్తాహ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పత్తి లక్ష్మణ్, బర్ల మధు, బీర్కూర్ శ్యామ్, అనిల్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం

డిచ్‌పల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ కాశీవిశ్వనాథ స్వామి దేవాలయంలో గురువారం నూతన ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 6గంటల నుంచి మహాగణపతి, దేవసేనవల్లి సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం, సంతాన నాగేంద్రస్వామి, పూర్వపు ఆత్మ లింగేశ్వర దేవాలయంలోని శివలింగాన్ని, నందీశ్వరుని పునప్రతిష్ఠాపన, ప్రవచనాలు, మధ్యాహ్నం మహాప్రసాధ వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు.భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

రైతులు సొంతంగా విద్యుత్ పనులు చేసుకోరాదు

● రవీందర్, నిజామాబాద్ టీజీఎన్‌పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండెంట్

సుభాష్‌నగర్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రానున్న మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు,రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని నిజామాబాద్ టీజీఎన్‌పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండెంట్ రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సైతం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఉద్యోగులు షిఫ్ట్ విధానంలో 24 గంటలు విధులు కేటాయించామని తెలిపారు.ఎటువంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్ధరణ కోసం టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యుత్ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదన్నారు. అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌తో పనులు చేసుకోవాలని కోరారు. రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అధికారికంగా ఫ్యూజులు మార్చడం,రిపేర్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం అని తెలిపారు.వినియోగదారులు ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్నావెంటనే టీజీఎన్‌పీడీసీఎల్ టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు తెలియ జేయాలని కోరారు. టోల్‌ఫ్రీ నెంబర్ 8712485205 సంప్రదించాలని కోరారు.

నేడు శాంతి కమిటీ సమావేశం

ఇందల్వాయి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఇందాల్వాయి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాలలో రాబోయే వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఎవరైతే గణేష్ మండపా నిర్వాహకులకు ఈనెల తేదీ 14 తేదీన ఉదయం 9.30 గంటలకు ఇందల్వాయి పోలీస్ స్టేషన్ నందు శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎస్సై సందీప్ బుధవారం తెలిపారు.

కార్పొరేట్ సంస్థలకు కేంద్రం దాసోహం

(5వ పేజీ తరువాయి)

మోదీ, అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దివెంకట్రాములు, వెంకటేష్, భూమయ్య, సీఐటీయూ కార్యదర్శి నూర్జహాన్, ఏఐటీయూసీ ఓమయ్య, టీయూసీఐ సుధాకర్, ఐఎఫ్‌టీయూ మల్లికార్జున్, సాయిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1942 సంవత్సరంలో నాటి స్వాతంత్ర్య సమరయోధులు క్విట్ ఇండియా పేరుతో బ్రిటిష్ వారిని వ్యతిరేకించినట్లుగా కార్పొరేట్ ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ క్విట్ కార్పొరేట్ నినాదంతో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయరంగం కార్మిక రంగాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. రోజురోజుకూ స్వదేశీ వ్యాపారాలు క్షీణించిపోతున్నాయని నాడు బ్రిటిష్ వాళ్లకు భూస్వామ్య, ధనిక వర్గాలు అండగా నిలబడ్డట్లు నేడు బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న, సాయాగౌడ్, ఏఐడీబ్ల్యూఏ అధ్యక్ష, కార్యదర్శులు అనిత, సుజాత, విద్యార్థి సంఘాల నాయకులు విఘ్నేష్, రాజు, గణేష్ పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ ఉన్నట్టా.. లేనట్టా?

(5వ పేజీ తరువాయి)

సక్రమంగా లేక తాము తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేపపిల్లల పంపిణీపై టెండర్లు పిలిచి ప్రక్రియను వేగవంతం చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఆలస్యం కారణంగా ఎదగని చేపపిల్లలు

ప్రతియేడాది వేసవికాలం ముగిసేనాటికే ప్రభుత్వం చేపపిల్లలకు సంబంధించిన టెండర్లను పిలిచేది. గత ఏడాది ఆలస్యంగా ప్రతీ సంవత్సరం పంపిణీ చేసేదానికి సగం కూడా చేపపిల్లలను పంపిణీ చేయలేదు.ఆలస్యం కావడంతో చేపపిల్లల ఎదుగుదల సక్రమంగా లేక మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. చేపలు కిలో నుంచి 2, 3 కిలోల వరకు ఎదగాలంటే సకాలంలో వాటిని చెరువుల్లో వదిలితేనే నాలుగు నెలల పాటు అభివృద్ధి జరిగి గిట్టుబాటు ధర లభించే అవకాశాలు ఉంటాయి.

కోటి 75లక్షల చేపపిల్లలను పెంచుతున్న అధికారులు..

ఇప్పటికే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న జాతీయ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో కోటి 75లక్షల చేపపిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. జిల్లాలో 4కోట్లకు పైగా చేపపిల్లల ఉత్పత్తి అవసరం ఉండగా కేవలం కోటి 75లక్షలు మాత్రమే పెంచుతున్నారు. అవికూడా మరో నెలరోజులకు కానీ పంపిణీకి సిద్ధం కాని పరిస్థితి ఉంది. సుమారు కోటి స్పాన్‌ను ఉత్పత్తి కోసం రెండుసార్లు ప్రయోగాలు చేసిన విఫలమైనట్లు తెలుస్తోంది. అధికారులకు, సిబ్బంది మధ్య సమన్వయలోపం కారణంగా ఉత్పత్తి ఫెయిల్ అయినట్లు సమాచారం. 5కోట్ల చేపపిల్లల ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన ఈ కేంద్రంలో ఇప్పటికీ కేవలం 10 శాతం మాత్రమే ఉత్పత్తికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిసింది.

చెరువుల్లో నిండని నీళ్లు..

జిల్లాలో ఈ వర్షాకాలంలో ఆశించిన మేర వర్షాలు కురవకపోవడం చేపపిల్లల ఉత్పత్తికి ఆటంకంగా మారింది. మే, జూన్ నెలల్లో కురిసిన వర్షాలకు వ్యవసాయ పనులు ప్రారంభం కాగా ఇంకా చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదు. చేపపిల్లల ఉత్పత్తికి ఆగస్టు నెల అనుకూలంగా ఉండగా జిల్లాలో మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో చెరువుల్లోకి నీళ్లు చేరలేదు. జిల్లాలో 1086 చెరువులు ఉండగా కేవలం 6 చెరువులు మాత్రమే నిండుగా ఉన్నాయి. 75 నుంచి 100 శాతం నిండిన చెరువులు 74 ఉండగా, 50 నుంచి 75 శాతం నిండిన చెరువులు 196 ఉన్నాయి. చెరువులలో పూర్తిస్థాయిలో నీరు ఉంటేనే చేపపిల్లల ఉత్పత్తి బాగా జరిగే అవకాశాలు ఉన్నాయి.

నగదు బదిలీ చేస్తే మేలు..

జిల్లాలో మత్స్య సంఘాలు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై అందించే చేపపిల్లలు నాసిరకంగా ఉంటున్నాయని అభిప్రాయంతో ఉన్నాయి. టెండర్లు దక్కించుకున్న వారు చేపపిల్లలను సరైన సంఖ్య మేరకు చెరువుల్లో విడుదల చేయడం లేదని నాసిరకం చేపపిల్లలను తీసుకువచ్చి పంపిణీ చేయడం వల్ల అవి ఎదుగుదల లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని మత్స్య సంఘాలు చెబుతున్నాయి. చేపపిల్లల బదులు నగదు బదిలీ చేస్తే తామే మేలైన చేపపిల్లలను కొనుగోలు చేసి వాటిని సకాలంలో చెరువుల్లో వదిలి ఉత్పత్తి చేసుకుంటామని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని వారు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజన బిల్లుల నిధుల విడుదల

సుభాష్‌నగర్,ఆగస్టు13(ఆంధ్ర జ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సంబంధించి 2025-26 సంవత్సరానికి గాను పెండింగ్, రెగ్యూలర్ బిల్లుల నిధులవిడుదల చేయడం జరిగిందని డీఈవోఅశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 8వ తరగతి కుక్కింగ్ కాస్ట్ కోసం రూ.89 లక్షల 445, సీసీహెచ్ గౌరవ వేతనం 1000కి గాను 23లక్షల 98వేలు బడ్జెట్‌ను జూలై నెల 2025 వరకు మండలాల వారిగా ఎంఈవో ఎస్ఎంఏ అకౌంట్‌కు బదిలీ చేయడం జరిగిందన్నారు.నిధులను మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు పీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేయడమైందని తెలిపారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.101,200	రూ.93,400	రూ.1210

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : కూలీ (8.25, 12.00, 3.35, 7.10, 10.45)
స్ర్కీన్-2 : వార్-2 (తెలుగు) (8.00, 11.40, 3.20, 7.00, 10.40)
స్ర్కీన్-3 : వార్-2 (హిందీ) (8.30, 12.10, 3.30, 7.30, 11.10)
స్ర్కీన్-4 : కూలీ (9.25, 3.50, 7.25, 11.00)
: మహావతార నరసింహా (1.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : కూలీ (9.20, 4.00, 10.35)
: వార్-2 (తెలుగు) (12.40, 7.20)
స్ర్కీన్-2 : వార్-2 (తెలుగు) (9.15, 3.55, 10.30)
: కూలీ (12.40, 7.15)
స్ర్కీన్-3 : మహావతార్ నరసింహా (1.25)
: వార్-2 (హిందీ) (4.00, 7.20, 10.40)

దేవి : మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్: కూలీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్: వార్-2 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: వార్-2 (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్